# వేదాంతశాస్త్రము ఒకటి – ఏడవ మాడ్యుల్ – క్రమబద్ధతలలోని ప్రతిపాదనలు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. చరిత్ర అంతటిలో సరియైన రీతిలో ప్రతిపాదనలను ఉపయోగించుట నేడు క్రైస్తవ విశ్వాస సిద్ధాంతములను తెలుపుటలో ఎలా సహాయపడుతుంది?

3. క్రమబద్ధతల రూపకల్పనలో తత్వ్వజ్ఞాన ఉపయోగమును మీరు ఎలా సంధి చేస్తారు?

4. "నిశ్చయత కోన్"లో నమ్మకములను ఎక్కడ ఉంచాలో నిర్థారించుటకు లేఖనము ఎలా మద్దతునిస్తుంది?

5. వాస్తవాలను స్పష్టముగా చెప్పుట మాత్రమే కాదుగాని, సరియైన నైతికత మరియు భావనలు కలిగియుండుట కూడా ప్రాముఖ్యమై ఎందుకు ఉందో వివరించండి.

6. అపొస్తలుల కార్యములు 17లో ఒక గ్రీకు తత్వవేత్తను ఉల్లేఖించు పౌలు చేసినట్లు, సువార్తను ఇతరులు అర్థం చేసుకొనుటలో సహాయం చేయుటకు మీరు ఉపయోగించగల అనేక ఆధునిక లేక సాంస్కృతిక తత్వ్వజ్ఞానములను గురించి ఆలోచించగలరా? మీ సమూహముతో చర్చించండి.

7. వేదాంతశాస్త్ర ప్రతిపాదనలు మాన్యమైనవి అని మీరు భావిస్తున్నారా? ఎందుకని?

8. ఈ పాఠమునకు ముందు, తత్వ్వజ్ఞానము పట్ల మీ వైఖరి ఏమిటి? ఈ పాఠం కారణంగా అది మారిందా? ఏ విధములుగా మారింది?

9. సామెతలు 23:13-14 విషయములో — ఇలాంటి వ్యాఖ్యలు సూటైన ప్రతిపాదనలు కాదుగాని, కొందరు వాస్తవములను వర్ణిస్తారు. అదే విధంగా, వాస్తవికత క్షయకరణమును ఉపయోగించి సామెతలు 23:15-16లో నుండి మీరు ఏ సత్య వాక్యములను వర్ణించగలరు? సామెతలు 23:15-16 ఇలా సెలవిస్తుంది, “నా కుమారుడా, నీ హృదయమునకు జ్ఞానము లభించినయెడల నా హృదయము కూడ

సంతోషించును. నీ పెదవులు యథార్థమైన మాటలు పలుకుట విని నా అంతరింద్రియములు ఆనందించును."

10. మీరు క్రైస్తవ జీవితమును జీవించుటలో సహాయం చేయు కొన్ని వేదాంతశాస్త్ర ప్రతిపాదనలు ఏవి? వాటిని మీ సమూహముకు తెలుపండి.

11. మీ లేక మరొక వ్యక్తి క్రైస్తవ జీవితమునకు ఆటంకము కలిగించుటకు ప్రయత్నించు ఒక వేదాంతశాస్త్ర ప్రతిపాదనకు ఉదాహరణ ఏమిటి? మీ సమూహముతో చర్చించండి.

**సమీక్ష వాక్యము: తత్వజ్ఞాన సంభాషణలు మరియు లేఖన వ్యాఖ్యానములు:** మనలను మూడు స్థాయిలలో ప్రభావితము చేయుటకు దేవుడు లేఖనమును ప్రేరేపించాడు: మన మనస్సుకు తెలివినిచ్చుటకు, మన క్రియల విషయములో మనకు నైతిక దిశను ఇచ్చుటకు, మరియు మన భావనలను ప్రభావితము చేయుటకు. మనం అలవాటుగా లేఖనములోని వాస్తవిక ప్రకటనలను మాత్రమే ఉద్ఘాటించినప్పుడు, నైతిక నిర్దేశములు మరియు భావనాత్మక ప్రభావముకు తక్కువ ఆసక్తి చూపినప్పుడు, లేఖనములో దేవుడు అనుగ్రహించు అనేక విషయములకు మనం దూరమవుతాము.

**సందర్భ పరిశీలన: మీ సౌక్యరవంతమైన స్థలములో స్థిరముగా ఉండుట.** మైఖేల్ బైబిల్ చదివినప్పుడు, అక్కడ అతనికి కనిపించిన,సూటిగా ఇవ్వబడిన లేక పరోక్షంగా ఉన్న, వాస్తవిక ప్రతిపాదనల మీద అతడు దృష్టిపెట్టాడు. అతడు ఆజ్ఞలను దాటివోవాలని కోరాడు మరియు కీర్తనలు అతనికి నచ్చలేదు ఎందుకంటే అవి చాలా భావనాత్మకముగా ఉన్నాయి. అతడు లేఖనమును ఉద్దేశ్యపూర్వకముగా చదువుటకు ప్రయత్నిస్తున్నాడు అని కాదు. అతడు క్రమబద్ధ వేదాంతశాస్త్రము మీద ఎక్కువ ఆసక్తి చూపాడు, మరియు అతడు అలా చదువుటకు ఆ ఆసక్తి ప్రేరేపించింది. దేవుని గురించిన సత్యమును మరియు లోకములో ఆయన చేయు క్రియలను గురించి అతడు లోతైన అవగాహనను పొందాడు. ఫలితంగా, అతనికి చాలా విషయాలు తెలిసాయిగాని, ఆత్మీయ ఎదుగుదల మరియు పరిపక్వతను ఊహించిన విధంగా పొందలేకపోయాడు.

**సమీక్ష ప్రశ్నలు:**

1. మీరు లేఖనమును చదువునప్పుడు, మొదట వాస్తవిక ప్రకటనల మీద ఎక్కువ దృష్టిపెడతారా, లేక నైతిక నిర్దేశములు, లేక భావనాత్మక ప్రభావముల మీద పెడతారా? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

2. మీరు వీటిలో ఒకదాని మీద దృష్టిపెడితే, ఈ ధోరణి రెంటిలో ఒకదానిని తగ్గించునట్లు చేస్తుందా?

3. ఈ మూడింటిలో ఒకదాని మీద మీరు ఎక్కువ దృష్టిపెడుతున్నట్లు అనిపిస్తే, అది మిమ్మును ఎలా ప్రభావితము చేసింది అనుకుంటారు — మీ ఆలోచనలు, మీ భావనలు మరియు మీ క్రియలు?

4. మీకు లేఖనమును అధ్యయనం చేయుచుండగా ఒక దినచర్య వ్రాసే అలవాటు ఉంటే (మేము దీనిని సిఫారసు చేస్తాము), కొన్ని పేజీలు చదివి మీరు వ్రాసినదానిని గమనించండి: అది వాస్తవముల మీద దృష్టిపెడుతుందా, నైతిక నిర్దేశముల మీద పెడుతుందా, లేక భావనాత్మక ప్రభావముల మీద పెడుతుందా? మీరు ఒక క్రమమును చూస్తుంటే, అలా ఎందుకు జరుగుతుందనుకుంటున్నారు?

5. మీరు మునుపు లేఖనములను చదివినప్పుడు మీ క్రియలను అది ప్రభావితము చేసిన చివరిసారిని మీ అధ్యయన సమూహముతో పంచుకోండి.

6. మీరు మునుపు లేఖనములను చదివినప్పుడు మీ భావనలను అది ప్రభావితము చేసిన చివరిసారిని మీ అధ్యయన సమూహముతో పంచుకోండి.

**క్రియా అభ్యాసములు**

1. మీరు లేఖనమును చదువుచుండగా, ఈ మూడు ప్రశ్నలను అడుగుట అలవాటు చేసుకోండి: (1) ఇక్కడ ఏ సత్యము బయలుపరచబడింది, (2) ఈ వాక్యభాగము నా క్రియలను ఎలా ప్రభావితము చేయాలి, మరియు (3) ఈ వాక్యభాగము నా భావనలను ఎలా ప్రభావితము చేయాలి?